# 2

# గడ్డు సమయాలలో మార్పునుతేగల విశ్వాసము (1:2-4)

జీవితం కొరకు దేవుని యొక్క బోధనాంశములలో, "పరీక్ష 201" అను పేరుగల కోర్సు కలదు. తరగతిలోని వారిని ప్రోత్సహించడానికి చేసే ధ్వని "ఔచ్." ఆ తరగతి యొక్క రంగులు నలుపు మరియు నీలం. తరగతుల యొక్క లక్ష్యం, "ఇది కూడ గతించును."

ఈ పరీక్ష మనందరికి గల సర్వసాధారణ అనుభవంగా కనిపించుటలేదా? అభ్యాస సిద్ధమైన క్రైస్తవ్యం అనే ఈ గైడ్‌లో జీవితములో ఎదురయ్యే కష్టాలు అనే మొదటి అంశమును యాకోబు ఎదిరించి పోరాడెను. క్రైస్తవుడిగా మారితే జీవితం సాఫీగా సాగిపోతుందనే ఆధునికమైన ఆలోచన అతనికి క్రొత్త విషయం.

హెరాల్డ్‌కుష్నర్ అనే ఒక యూదా బోధకుడు విరివిగా అమ్మకమైన పుస్తకమునొకదానిని వ్రాసాడు. కుష్నర్ తన కుమారుడు ఆరోన్ "ర్యాపిడ్-ఏజింగ్" అనే రోగముతో బాధపడ్డాడు అని తెలిపాడు. 11 సంవత్సరముల, తమ కొడుకు తమ కళ్ళ ముందే బాధపడుట కుష్నర్ మరియు అతని భార్య చూసారు. తన 14వ జన్మదినానికి నాలుగు రోజుల తరువాత ఆరోన్ కుష్నర్ ఒక వృద్ధుడిలా చనిపోయాడు. కుష్నర్ "ఇది ఎందుకు జరిగిందని" మదనపడుతూ *When Bad Things Happen to Good People* అనే పుస్తకాన్ని వ్రాసాడు.

దైవశాస్త్రీయంగా మాట్లాడితే, కుష్నర్ చేసిన ముగింపుతో నేను ఏకీభవించను. కానీ ప్రయోగాత్మకంగా మాట్లాడితే, ఆ ప్రశ్న వెనుక ఉన్న ప్రేరణ ఏంటో నేను అర్థం చేసుకొనగలను. అనేకులు ఆ విధమైన ఆలోచనతో పెనుగులాడుచున్నారు. నేను కూడ అలాగే అని నాకు తెలుసు! 1986 ఆగష్టులో 7 రోజుల వ్యవధిలో నేను 8 సమాధి కార్యక్రమాలకు హాజరయ్యాను, క్యాన్సర్‌తో చనిపోయిన సంఘ పెద్ద కాకుండా, మాకు తెలిసిన ఐదుగురు స్త్రీలు ఒక విషాదకరమైన కారు ప్రమాదంలో చనిపోయారు. (వారిలో ముగ్గురు వెంటనే చనిపోతే, మరో ఇద్దరు ICUలో చనిపోయారు.) అటువంటి సమయాలు మనిషిని మధ్యరాత్రి నిద్ర నుంచి లేపి "ఎందుకు" అని ప్రశ్నించేలా చేస్తాయి.

యాకోబు తన పత్రికను "వాస్తవిక వైద్యముగా" "Reality Therapy" పిలువబడు దానితో ఆరంభించుచున్నాడు. ఆయన మొదట జీవితంలో అనివార్యమైన శ్రమలను ఎదురుచూడవచ్చునని విశ్వాసులు *తెలుసుకోవాలని* కోరుకొనుచున్నాడు. రెండవది, దేవునియందు మన విశ్వాసము అటువంటి గడ్డు సమయాలలో ఎంతో మేలు చేయగలదని మనము తెలుసుకోవాలని కోరుకొనుచున్నాడు.

### శోధనల వాస్తవికత

2 మరియు 3 వచనాలు, "నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది

మహానందమని యెంచుకొనుడి" అని చెప్పుచున్నాయి. యాకోబు ఈ వచనాలలో శోధనలను గూర్చి అయిదు ముఖ్యమైన సత్యాలను అందించుచున్నాడు.

**శోధనలు అనివార్యమైనవి**

మీరు శోధనలను *"ఎదుర్కొన్నట్టయితే,"* అని యాకోబు చెప్పుట లేదు కానీ "మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, ..." (1:2) అని చెప్పుచున్నాడు. తన క్రైస్తవ జీవితము సులువుగా ఉండునని ఆశించినవాడు విస్మయం చెందును. జీవితము ఎల్లప్పుడు మనకు ఎదుర్కొనుటకు కొన్ని సంక్షోభాలను లేదా వ్యాధులను లేదా మనము కోలుకోలేని ప్రమాదాలు, ఇలా అన్నింటిని అందించును. ఒకని జీవితమనేది వరుసగా వచ్చు ఇబ్బందులతో కూడినది అనే భావమునకు రావచ్చు.

**శోధనలు నానారకాలు**

"నానా విధములైన శోధనలు" అని యాకోబు చెప్పుచున్నాడు. ఆయన చాలా ఖచ్చితంగా తర్జుమా చేయబడిన పదమైన "అనేక వర్ణాలు" (multicolored) అను పదాన్ని ఉపయోగించాడు. శోధనలనేవి వేరువేరు మార్గాలలో లేదా రూపాలలోవచ్చుననే భావనను యాకోబు ప్రకటిస్తున్నాడు. మన జీవితములో మనము కలిగియున్న ప్రతి బాధ్యత దానికదే ఒక ప్రత్యేకమైన శ్రమలను వెంటబెట్టుకొని వచ్చును. ఉదాహరణకు తల్లిదండ్రులుగా ఉండటం ఎంతో మహిమకరమైనది మరియు దాని దృష్టిలో అది ఎంతో ప్రేరేపించేది; అయినప్పటికి ఆ బాధ్యత తనతో కూడ కొన్ని ఇబ్బందులను మరియు శోధనలను తెచ్చిపెట్టునని తెలుసు.

**శోధనలు ఊహించలేనివి**

2వ వచనములో "పడునప్పుడు" అను మాటను మంచి సమరయుని ఉపమానములో ఆయన ఈ విధంగా చెప్పినప్పుడు వాడెను, "అందుకు యేసు ఇట్లనెను – ఒక మనుష్యుడు యెరూషలేమునుండి యెరికోపట్టణమునకు దిగి వెళ్లుచు దొంగలచేతిలో *చిక్కెను;* వారు అతని బట్టలు దోచుకొని, అతని కొట్టి కొరప్రాణముతో విడిచిపోయిరి" (లూకా 10:30; NIV). (నొక్కి చెప్పింది నాది.) ఇది యాకోబు ఏ రోజు అయినా, ఏ సమయమందైనా కొన్ని శోధనలు మన మీద వాలుటకు వేచియున్నాయని చెప్పుచున్నట్టుగా ఉంది. ప్రతి ఒక్కరి జీవితంలో నాశనమునకు గురిచేయు శ్రమలు కొన్ని చుట్టూముట్టి ఉన్నాయి.

**శోధనలు విశ్వాసాన్ని పరీక్షించును**

యిది, దేవుడు కష్టాలను కలిగించునని మరియు నాశనకరమైన సంఘటనలు మన జీవితంలో జరిగించునని చెప్పుట కాదు. ఇది ఏమని చెప్పుచున్నదనగా, పరిస్థితులు చెడుగా మారినప్పుడు దేవునియందు మన విశ్వాసము, మన నమ్మకము "పరీక్షకు" పెట్టబడును. అన్నీ సక్రమంగా జరుగుతున్నప్పుడు దేవునియందు మరియు ఆయన వాగ్దానాల యందు విశ్వసించుట చాలా సులువు, కానీ మీ ఉద్యోగము పోయినప్పుడు, మీరు జీవితంలో పొదుపు చేసుకొన్నవి దోచుకొన్నప్పుడు, ప్రాణానికి ప్రమాదకరమైన జబ్బుతో కూడిన జీవితాన్ని కలిగియున్నారని రోగనిర్ధారణ జరిగినప్పుడు, మీ భాగస్వామి మిమ్ములను వదలినప్పుడు

లేదా మీ పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటు పడినప్పుడు మీ విశ్వాసమేమవును? అప్పుడు మీరేమవుదురు? జీవితము యొక్క శోధనలు మీ విశ్వాసాన్ని అగ్ని పరీక్షకు పెట్టును, స్వచ్ఛమైన విశ్వాసమెప్పుడూ కొలిమిలో నుండి కాంతివంతముగా మరియు శక్తివంతముగా బయటికి వచ్చును.

**శోధనలు పట్టుదలను కలిగించును**

విశ్వాసమును "పరీక్షించుట" ద్వారా దొరికిన సమాధానము ఏమనగా, "పట్టుదలతో ఉండేలా చేయునా?" ఒక పుస్తకమును చదువుట ద్వారా, ఒక ప్రసంగాన్ని వినుట ద్వారా లేదా ప్రార్థన చేయుట ద్వారా ఓర్పును పొందలేము. మనము చేసిన మంచికి మనము ప్రతిఫలమును పొందలేదని భావించాము గనుక శోధనలు వచ్చినప్పుడు, మనము చేయవలసిన మంచిని యింకా కొంచెం చేయవలసినది ఉంది అని నమ్ముట వైపుకు పోతుంటాం. మన జీవితంలో ఓపిక మరియు వ్యక్తిత్వాన్ని వృద్ధి చేసుకొనుటకు ఏకైక మార్గం శ్రమలని యాకోబు చెప్పుచున్నాడు. దేవునియందు నమ్మకము ఉంచుచూ, విధేయులై జీవితంలోని కష్టముల గుండా వెళ్ళాలి!

## మన శోధనలకు ప్రత్యుత్తరం

చాలా సంవత్సరాలుగా, క్రైస్తవులు యాకోబు 1:2తో ఇబ్బందిని కలిగియుండిరి. జీవితము యొక్క కష్టాల నుండి మనము "ఆనందాన్ని" పొందాలని దేవుడు కోరుకొను ఆలోచనతో మనము ఇబ్బందిని కలిగియున్నాము. ఒకవేళ అదే నిజమైతే, మనం వెతుక్కుంటూ వెళ్ళి చెడును తెచ్చుకోవాలి. కానీ నిజానికి అది దేవుని గుణలక్షణం కాదు.

ఈ పాఠ్యభాగములోని రెండు విషయాలు తప్పక ఆలోచించాలి. మొదటిది, జీవితములోని శోధనలు ఆనందమని యాకోబు చెప్పుటలేదు. మన కుటుంబముతో ఉండటం, ఇతర పరిశుద్ధులతో సహవాసము కలిగియుండుట, ఒక వ్యక్తి దేవుని బిడ్డయగుటను చూచుట – యివ్వని "స్వచ్ఛమైన ఆనందము." జీవితములో శ్రమలు ఆనందముకాదు, కానీ మనము వాటిని ఆ విధంగా "పరిగణించాలి" ("లెక్కించాలి," KJV). రెండవది, "పరిగణించు" అను పదము అనిశ్చత కాలములో ఉందని నిపుణులు చెప్పుచున్నారు. అనగా "ఆనందమనేది" శ్రమల తరువాత వచ్చును. బహుశ మీరు "జీవితము మీకు నిమ్మకాయను అందిస్తే, నిమ్మరసం చేయండి" అను పాత సామెత వినివుంటారు. పైకి హాస్యంగా కనిపించిన ప్రయోగంలో కష్టమైన ఈ మాట యాకోబు ఆలోచనా విధానాన్ని తెలుపుతుంది. మనము ఓటమిని విజయంగా మరియు కష్టాలను గెలుపుగా మార్చుకున్న వారి ఉదాహరణలను ఒకదాని వెంట ఒకటి బైబిలులో అంతటా గమనించవచ్చును.

మనము మన శోధనలు మూడు కారణాలను బట్టి "ఆనందముగా" యెంచవచ్చు. వాటిని జాగ్రత్తగా చదవండి:

*మనము ఒంటరివారముకాము అనే విశ్వాసమును బట్టి మనము ఆనందమును కలిగియుండవచ్చు.* మనము ఎల్లప్పుడూ మనతో ఉండే ప్రేమగల మరియు శక్తిగల ప్రభువును కలిగియున్నాము. కీర్తనాకారుడు దీనిని చక్కగా వ్యక్తపరిచాడు: "గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను, నీవు నాకు తోడై యుందువు;

...” (కీర్తనలు 23:4). కేవలము ప్రభువు మాత్రమే మనతో ఉండడు కానీ, మన ఆత్మీయ కుటుంబము మన కష్టసమయాలలో మనతో కూడ ఉండి మనకు సహాయం చేయును. నేను మా సంఘపెద్ద భార్య చనిపోయినప్పుడు ఆయన గదిలోకి వెళ్ళి ఆయనను ఓదార్చిన సంగతి నాకింకా జ్ఞాపకం ఉంది. అప్పుడాయన ఇలా అన్నాడు, “క్రైస్తవులు కానివారు ఇలాంటి సందర్భంలో ఏం చేస్తారో నాకు తెలియదు” అని నేను చాలామందిని, నాకు ప్రియమైన వారిని సమాధి కార్యక్రమాలకు హాజరు అవుతున్నప్పుడు నాకు ఇతర సువార్తికుల నుండి వారు నా కొరకు ప్రార్థన చేస్తున్నారనే ఫోన్‌కాల్స్ వచ్చేవి.

*శోధనలు పరీక్షించబడు సమయం ఎదుగుచున్న మరియు ఎదగబోయే సమయముగా ఉంటుంది.* రాబర్ట్ బ్రోనింగ్ హమెల్టన్ ఒకసారి ఇలా వ్రాసాడు:

నేను సంతోషముతో ఒక మైలు నడిచా,
ఆ మార్గమంతటిలో ఆమె అతిగా మాట్లాడుచున్నది;
ఆమె చెప్పవలసిన దానికంతటికి
ఆమె నన్ను తెలివిగా వదిలిపెట్టలేదు.

నేను చాలా దుఃఖముతో ఒక మైలు నడిచా,
ఆమె ఒక మాట కూడ చెప్పనులేదు;
కానీ, వావ్, దుఃఖము నాతో నడిచినప్పుడు
నేను ఆమెనుండి అనేక విషయాలు నేర్చుకున్నా.

ఆ చిన్న పద్యములోని సత్యమును మరల మరల అనుభవిస్తున్నా. ఒకరు పాత నిబంధనను చదువుతున్నప్పుడు, మరియు ప్రత్యేకించి దావీదు జీవితమును చదువుతుండగా, అతడు రాసిన కీర్తనలు రుజువు చేస్తున్నట్టుగా, అవి అతని ఆపద కాలములో నుండి వచ్చావని, అవి దేవునితో దావీదుకు ఉన్న సంబంధమును గూర్చి ఒప్పింపజేస్తున్నాయి.

మన విశ్వాసము ఎక్కువ స్థిరమైనదిగాను మరియు మన భక్తి అచంచలముగాను ఉండవలెనను మన హృదయము యొక్క ఏడ్పునకు యాకోబు సమాధానమును యిస్తున్నాడు. జీవితములో శ్రమలు దేవుని పరీక్షగా ఉన్నాయి. కేవలము జీవితము యొక్క పరీక్షను ఎదుర్కొనుట ద్వారా మరియు నిరంతర సాధన ద్వారా విశ్వాసమనేది శక్తివంతమైనదిగా పెరుగును.

*జీవిత శోధనలు క్రీస్తును పోలి జీవించుటకు మనకు ఎక్కువ అవకాశాన్ని కల్పించును.* హెబ్రీ గ్రంథకర్త వ్రాస్తూ ఇలా అన్నాడు,

> యేసు వైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడిపార్శ్వమున ఆసీనుడైయున్నాడు (హెబ్రీయులకు 12:2).

జీవితములో శోధనలు మరియు కష్టాలనేవి దేవుడు మనలను ప్రేమించుటలేదనుటకు సూచనలు కావు. దాని అర్థమేమనగా మనము పాపముచే శపించబడిన లోకములో జీవించుచున్నాము. ఎక్కువగా క్రీస్తువలె నుండుటకు మనము నిశ్చయించుకొనవలెను,

మరియు మన విశ్వాసమును మన శ్రమలలో మార్పును తెచ్చుటకు అనుమతిద్దాము, "మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి" (1:4).

**ముగింపు**

శోధనలనేవి విశ్వాసముగల ప్రజలకు అహిత అనుభవాలుగా ఉండకూడదు. జీవితము యొక్క కష్టానుభవాల నుండి క్రైస్తవుడు వృద్ధిచెందును. విశ్వాసములో మార్పును తెచ్చుటకు జీవితములోని శ్రమలు మంచి అవకాశాన్ని అందించును. విశ్వాసము ఎక్కువగా పనిచేసే కొలది అంత గొప్ప క్రైస్తవుడుగా పరిపూర్ణుడగును.

*Believing God When You Are Tempted to Doubt* గెన్‌గెడ్జ్ గ్రంథకర్త రాసిన పుస్తకములో యాకోబు 1:2-4 యొక్క భావానువాదమును యిచ్చాడు:

> ఈ సమస్యను ఎక్కువగా ఎదుగుటకు మరియు క్రీస్తునందు సంపూర్ణమగుటకును గల గొప్ప అవకాశముగా చూస్తాను. నాకు నేనుగా చేసే దానికంటే దేవుడు కోరినట్లుగా నిరంతరము చేయునట్టుగా స్థిరత్వాన్ని వృద్ధిచేసుకోవడానికి నేను వాటిని అవకాశాలుగా చూస్తాను. నాపై అధికారము చేయుటకు లేదా నన్ను ఓడించుటకు, క్రైస్తవ జీవితములో అభివృద్ధి చెందకుండుటకు సమస్యను ఎన్నడు అనుమతించను. నేను క్రీస్తు శిష్యుడుగా ఉండుటకు నన్ను నేనుగా నాకును మరియు ఇతరులకు నిరూపించుటకు అవకాశముగా సమస్యను తీసుకుంటాను. నేను క్రీస్తుతో కూడ ఉండు ఆ దినము కొరకు ఎదురుచూస్తాను; నేనాయనలో జీవించుచున్నాను. కాబట్టి ఆనందముగా ఆ అనుభూతిలోకి ప్రవేశిస్తాను. అన్నింటికంటే పైగా, నేను దేవునికి విధేయుడై ఉంటాను; ఎందుకంటే నాకంటే ఎక్కువగా ఆయనను నేను ప్రేమిస్తాను గనుక[1].

---

సూచన

[1]Gene Getz, *Believing God When You Are Tempted to Doubt* (N.p.: Regal Books, 1983), 27-28.